
# బాల్య సహజం

వాడ్రేవు పతంజలి



కుక్క చెవులుపడిపోయిన నాలుగయిదు పుస్తకాలూ, వాడిలాగే కునికిపాట్లుపడుతూన్న దీపంముందు వేసుకుని, మధ్యమధ్య పెద్దగా ఆవులిస్తూ, తెరలు తెరలుగా ముంచుకువచ్చే నిద్రను కప్పిపుచ్చే భగీరథ యత్నంలో, ఇంచుమించు ఒకో వాక్యానికి పైపెంకు ఒక్కొక్కటి తెచ్చిపోయేట్టు పాఠం చదువుతున్నాడు, పెద్దాడు.

"ఘనతవహించిన అక్బరు మొగలాయీ చక్రవర్తులలో ఆఖరివాడు..."

'ఒరే వెధవా. సరిగా చూసి చదువ్. నానా కొలపు చదువూ, నువ్వూ!' అందా [illegible]

గొంతులోనే గిరగిరా తిరిగి, యథాలాపంగా చేసిన ఒకతో లోపలికిపోయాయి.

'ఎంకి తను వాడిని అనతగ్గవాడు కాదూ!' యేం ప్రశ్న! ఇలాంటి ప్రశ్న ఉదయించ డానికి అసలు అవకాశం లేదు. అయినా ఇదే ప్రశ్న గతంలో తనను నాలుగయిదుసార్లు వేధించింది. ఏం వాణ్ణి కనడంలో, పెంచడంలో ఆమెకెంత బాధ్యత ఉందో అంతకంటా తనకూ వుంది మరి!

స్కూలు ఏడుగంటలకయినా వాడు ఎనిమిదింటికి గాని పక్క దిగడు. వాణ్ణి లేపడానికి తనేమీ ప్రయత్నించరాదు. పదిహేను వెధవ, ... అంత తొందరకని పటుకెళ్ళిన డబ్బు పిడికి, వాడికి, ఎవడెవడితో పక్కన పెట్టి, స్కూల్లో పేరుకొస్తే విధులనంపి కొట్టి, సరిగ్గా స్కూలు విడిచే వేళకే ఇంటికి దొక్కొస్తే, అదివాయం తనకు ఎలాగో తెలిసినా, "ఏమిరా, వెధవా..." అనేందుకు లేదు.

బొటు పెట్టెలోనుంచి అర్ధరూపాయి కొనుక్కొని, అమ్మ జేబులు తడుముతుందేమోనని, దాన్ని మందం పట్టెలో దూర్చి, ఆతర్వాత అది కనపడక పట్టెంతా సగానికి పైగా తెగ గోసిన ప్రబుద్ధుణ్ణి చూసి తను పళ్లు పటపట కొరికించబోతే ఆమె తనతో రెండు పూర్తి రోజులు మాట్లాడటం మానేసింది.

ఏమిటిదీ! ఆమెకి ఎలా, ఎప్పుడు అలాంటి కలిగిందో ఏమోగాని, తనకి వాడంటే కిట్టదట. అందుకని ఆ బంగారంగాణ్ణి, ఆమె కొనుక్కొని తను ఎప్పుడూ ఆడిపోసుకుంటాడట! వాణ్ణి మాస్టర్ల కళ్ళల్లో నిప్పులు పోసుకుంటాడట.

'ఫలానా, ఫలానా వారి అబ్బాయి, అల్లా ఇలా ఉంటాడట. తల్లీ తండ్రీ అమాత్రం కుర్రాడికి బుద్ధిచెప్పలేరూ!...అయినా అంత గారమెందుకో వాళ్ళకి! లేక లేక పుట్టాడనా, ఏకైక సంతానమనా!—' అని వూళ్ళోవాళ్ళు ఏమేమో అనుకుంటారు. ఏం-అనుకోరూ! మన బంగారం మంచిది కాకపోతే ఎవర్ని అని ఏం ప్రయోజనం!

పిడట్ల, పెరిగి పెద్దవాడయి, ఆమెకూ, తనకూ మొత్తం కుటుంబానికీ, వంశానికీ పేరూ, ప్రతిష్ఠ విడివిడిగా సంపాదించి పోస్తాడట. అలాంటి వాణ్ణి, ఇంటికి పెద్ద కొడుకుని, అంత నిర్లక్ష్యంగా చూడకూడదట. పిల్లల ఆటా, పాటా మాని సంతోషించడటం తనకూడా నేర్చుకోవాలట.

ఎంత బాగుంది!

వాడంటే ఈ ఉక్రోషం తన కొక్కడికే కాదట. ఆయన పేరుపెటేనా, అదేమిటో మామగారికి (తన తండ్రి) కూడా వాడంటే కోతిగా కిట్టదట. వాడు బుద్ధిగా స్కూలుకు పోతూంటే వాడితో ముద్దిచ్చి సంతోషించడం పోయి, 'వెధవ, పిడికి చదువేమిటి? ఏరా ఇప్పుడే సరుగెత్తుకు వస్తావా, స్కూలు నుంచి, అంటారట. వాడు ఇక్కడ పుస్తకం తీసి అక్కడ పెట్టబోతే 'వద్దు వద్దు. నీకు పుస్తకాలెందుకురా! అక్కడ పెట్టు చింపి తగలెయ్యక!' అంటారట రెండో వాణ్ణి ముద్దులాడుతూ పెద్దాడిని 'పో అవతలికి వెళ్ళి ఆడుకో. నీకు చెయ్యి తిన్నగా ఉండదు.' అంటారట. ఆమాట విన్నప్పుడల్లా తనెంతో బాధపడుతుందట, కళ్ళనీళ్ళ పర్యంతం అవుతుందట.

అలాగని ఆమె ఎప్పుడూ వాడి ఒంటిమీద చెయ్యి వేసి ఎరగదని కాదు. ఇందుకో, అందుకో ఎందుకో ఒకందుకు తరచు వాడికి దెబ్బ వాచిపోతూనే ఉంటుంది. వాణ్ణి నిక్కి గదిలోకి తోసి పైన గొళ్ళెం పడుతూనే

# ★ బాల్య సహజం ★

ఉంటాయి. దెబ్బలుతిని వెక్కి వెక్కి ఏడుస్తున్న వాణ్ణి మానీ జాలిపడి తానయినా దగ్గరకు తీస్తానుగాని, అప్పుడు ఆమె మాత్రం వాణ్ణి ఓ పురుగుని చూసినట్టు చూస్తుంది. వాడి మూలాన తనకి సుఖం లేకుండా పోయిందంటుంది.

పదిమందిచేత వేలు పెట్టి చూపించుకొనే కొడుకుని కనడంకన్న తాను గొడ్రాలుగా ఉండిపోయినా బాగుండేదంటుంది. వాడు ఏదో అయిపోయినా తనకు హాయిగా ఉండే దంటుంది.

తల్లి గారాబము తన ఉక్రోషము, తాత అనిష్టతా అలావుంచి, వీడు ఏమవుతాడు? పెరిగి, పెద్ద వాడయి ఎందుకయినా పనికి వస్తాడా? ఇప్పటి లెక్కలనిబట్టి చూస్తే వీధి జులాయిగా తయారయి, ఏ రౌడి గుంపు లోనో చేరిపోతే......ఈ ఆలోచన తన హృదయాన్ని కలచివేసింది. తన పెద్దకొడుకు రౌడీ అయిపోతాడా? వాడికి అయిదారేళ్ళు వచ్చేవరకు, వాణ్ణివిడిచి ఒక్క క్షణం ఉండ లేక పోయేవాడు తను. ఆమె పుట్టింటికి వెళ్ళి నప్పుడు ఆమె చింతలేని బాధకన్న, వాడు దూరంగా ఉన్నాడనే బాధే తనను క్రుంగ దీసేది? డాబామీద వెన్నెలలో మంచం వేసుకొని వాణ్ణి తన గుండెలమీద పడుకో బెట్టుకొని తను ఎన్ని కథలు చెప్పేవాడని ఎన్ని పాటలు తనుపాడి, వాడిచేత పాడించే వాడని!

వాణ్ణి అలా జో కొడుతూ—వాడు పెద్ద వాడయి మరీ పెద్ద ఉద్యోగం చేస్తూ తననూ, తల్లినీ పువ్వుల్లో పెట్టిచూసుకుంటున్నట్టు... 'సరేవాణ్ణి పక్కలో పెట్టమంటే అలావదిలేసి, మీరు నిద్రపోతున్నారా? బోలెడు పనుంది కొంచెం పట్టుకోండి'అనే ఆమెమాటలు విని ఈలోకంలో పడిన సందర్భాలు తనకు జ్ఞాపకంవచ్చి కళ్లు చెమ్మగిల్లాయి. పని తొందరలో ఆమె వాడిమీద విసుక్కుంటే, అది తీవ్రంగా తీసుకొని, అభోజనంవుండి ఆఫీసుకు వెళ్ళిపోయిన సందర్భాలున్నాయి. వాడికి కొత్తపళ్లు వచ్చేటప్పుడు జ్వరం వస్తే, వాడి మంచం చుట్టు కాలుకాలిన పిల్లిలా తిరిగి మనసు పాడుచేసుకు నేవాడు తను.

అల్లాంటి తను పసివాడు ఏదో అల్లరిచేస్తే దాన్ని రాద్ధాంతంచేసి, చిలవలు పలవలుగా ఆలోచించుకుని వికల మనస్కుడవుతు న్నాడు. తను ఇలా మారిపోతున్నాడేమిటి? అసలు ఒకప్పటి తనకీ, వర్తమానంలోని తనకీ ఏమయినా మార్పు ఉందా? ఏమో! వయస్సుతోబాటు బుద్ధులూ మారుతాయి. అయితే తనబుద్ధులు తన సొంతబిడ్డని అసహ్యించు కొనేలాగు, ద్వేషించేలాగు మారాయా?

అజాగ్రత్తగా తీస్తే ఏ వస్తువయినా పాడవుతుంది. నిజమే! ఆ విషయం పెద్దవా డయిన తనకు తెలుసును. పదేళ్ళ కుర్రవా డికి తెలుసునా? ముప్ఫయి ఏళ్ళు దాటిన నాన్న ఆలోచించినట్టు పదేళ్ళ కొడుకు ఊహించగలడా? పెద్దవాడు తనకీ, వాడికీ పోలికేమిటి? మరి పిల్లలంతా అలాగే ఉంటారేమో? తనకి తెలిసినవాళ్ళ పిల్లలెవరూ ఇంత అల్లరి చేస్తున్నట్టు లేదే? తనకేం తెలుసు? వాళ్ళుకూడా ఎప్పుడైనా తమ


## పుస్తకాభిమానులకు బహుపరాక్! వచ్చేవారం ఒక శుభవార్త!

దక్షిణభాషా పుస్తకసంస్థ సహకారముతో ఇంతవరకూ ప్రకటితములైన ముప్ఫయి పుస్తకాలనూ గురించి ఆంధ్ర పాఠకలోకం అసలు ఏమనుకొంటున్నదో తెలుసుకోవాలని చాలానాళ్లుగా అనుకొంటూ వచ్చాము. మీ అందరి నిష్పాక్షిక అభిప్రాయాలనూ తెలుసుకొందామని ఇప్పుడొక పథకం వేశాము. ఈ పథకం మీ అందరినీ ఆశ్చర్యానందాలలో ముంచియెత్తే పండుగ కాగలదని మా ఆశయం. అదేమిటో శుభవార్త వచ్చేవారం (జులై 22) సచిత్ర ఆంధ్ర వారపత్రికలో చూడడానికి మరవకండి సుమా!

ఈ పుస్తకాలను గురించి కొందరు పెద్దలూ, కొన్ని ప్రముఖ పత్రికలూ తమ అభిప్రాయాలు తెలిపారు. మచ్చుకు వాటిలో కొన్నింటిని యిక్కడ ఇస్తున్నాము.

**రాజాజీ కట్టుకథలు :** రూ. 1-50. "ఈ యాభై ఎనిమిది కట్టుకథలలోనూ అపారమైన విజ్ఞానం నిక్షిప్తమై యున్నది. చిన్న చిన్న కథలు. ఏ వర్ణనలూ కన్పించవు. విసుగు జనించదు. వృథాసంభాషణ లుండవు. అనవసరమైన సంఘటన లసలే లేవు. ప్రతివారూ తప్పక చదువదగిన గ్రంథం."—ఆంధ్రప్రభ.

**సిద్ధార్థ :** రూ. 1-25. "ఆత్మవికాసం గల ప్రతివ్యక్తి సిద్ధార్థుని తత్వంతో ఏకీభవిస్తాడు. జీవిత పరమార్థంకోసం ప్రపంచమంతా గాలించ నవసరంలేదు. మనలోనే ఆ పరమార్థం ఇమిడివుందని 'సిద్ధార్థ' నిరూపిస్తున్నది. ఇది ఆత్మవికాసానికి తోడ్పడే అమూల్య గ్రంథం. చక్కని శైలి."—సినీ నటమణి భానుమతి.

**కథామంజరి :** రు 1-50. "పది కథలపుస్తకం. ఒక కథ ఇంకొకథకు తీసిపోదు. అన్నీ రత్నాలే."—సచిత్ర ఆంధ్ర వారపత్రిక.

**కుంజరయూథం :** రు. 1-50. "మనుషుల జీవితాల్లాగే మృగాల జీవితాలుకూడా చాలా చిత్రమైనవి. వీటిల్లో ఏనుగుల జీవితం మరీ చిత్రంగా ఉంటుంది. వాటి స్వభావాలూ, ప్రణయమూ, కోపమూ, తెలివితేటలూ, ఊహలూ ఆలోచనలూ మొదలైన ఎన్నో విషయాలను ఈ పుస్తకంలో మనం తెలుసుకోవచ్చు. అక్కడక్కడ తమాషా అయిన కథలుకూడా ఉన్నై."-సచిత్ర ఆంధ్ర వారపత్రిక.

వీటినీ, ఈ వరసలోనే వచ్చిన తక్కినవాటినికూడా మీరందరూ తప్పక చదవండి. వెంటనే మీమామూలు బుక్ షాపులో కొనండి. వారిదగ్గర గనక లేకపోతే ఈక్రింది అడ్రసుకు వ్రాయండి.

**ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్** మగళమహాల్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.

పిల్లలగురించి చెప్పాలిసివస్తే ఇలాగే అంటారేమో!

వాడి తరవాతి వాళ్లు అంతచేసి అల్లరి చేయరేమరి? వాళ్ల వయసెంత? ఈ వయస్సు వచ్చేసరికి వాళ్ళూ ఇలాగే తయారవుతారేమో? అదికాక కొందరు పిల్లలు సహజంగా చలాకీగా ఉంటారు; కొందరు బుజ్జిగా ఉంటారు. తనకంటె తన తమ్ముళ్లు చలాకీగా ఉంటారని అమ్మ అంటూండడం తనకి ఇంకా గుర్తువుంది.

'తన పెద్ద కొడుకు – రౌడీ' ఈ ఆలోచన తను సహించుకోలేకపోయాడు. గుండెలు అవిసిపోతున్నట్టు అనిపించింది. తన ఆశలు, తన కలలు ఏంగాను? 'ఆ రౌడీ వెధవ ఫలానావారి అబ్బాయిటగా!' అని ఊళ్ళోవాళ్ళంతా కాకి అరుస్తుంటే తను తలెత్తుకుని తిరగగలడా? అసలు అంత భయంకరమైన ఆలోచన తనకెలా కలిగిందో బోధపడలేదు. మనసు ఎప్పుడూ అయినవాటికే కీడు శంకిస్తుందట. పోనీ. ఇప్పుడే ఏ మదనపల్లి స్కూలుకో పంపించేస్తే...ఆమె నెలా సమాధానపరచడం?

"ఇలా వదిలేస్తే పెద్దవాడు రౌడీల్లో కలిసిపోతాడు"—అని తను అనగలడా? అంటే ఆమె మాత్రం ఎలా సహించుకుంటుంది? ఇప్పటికే పాపం అంతా తనే వాణ్ణి ఆడిపోసుకుంటున్నారని ఎంతో బాధపడుతోందే...

"మీ వాణ్ణి ఎక్కడో మదనపల్లి పంపించేటంత అవసరమేమొచ్చిందండీ?" అని పొరుగింటావిడ అడిగితే ఆమె ఏం సమాధానం చెప్పగలుగుతుంది? అసలు వాణ్ణి వేగా మదనపల్లిలాంటి స్కూలుకిపంపి, నెలనెలా వాడికి అవసరమయ్యే డబ్బుపంపగలస్తోమతు తనకి ఉందా? ఆలోచన ఆ వైపు మళ్ళేసరికి తనకి మరింత బాధ కలిగింది. ఈ మధ్య ఎప్పుడయినా వాళ్ళకి చక్కని బట్టలు కుట్టించాడా? ఎప్పుడయినా ఓ బిస్కెట్ పాకెట్ కొని తెచ్చాడా? ఎలా తేగలడు, తను మాత్రం? నెల పొడుగునా చేసిన అప్పులు తీర్చడంతో జీతం కాస్తా హుళక్కి అయిపోతే, ఇల్లు గడవడానికే స్నేహితుల్ని 'దేహీ' అంటున్న తను ఇక పిల్లల బాగు ఏం చూడగలడూ? ఎప్పుడూ పరిస్థితులు మెరుగయ్యేనా?

* * *

"తాతా, తాతా! అమ్మ పిలుస్తోంది. అన్నం పెట్టిందిట" పొట్టమీద కూర్చుని ఎనిమిదేళ్ల మనవడు తనను లేపాడు. చిట్టి మనవడు చేయూతనిచ్చి పాతాళంనించి తనను పైకి లేవదీసినట్టనిపించింది తనకి.

తన పెద్దాడు ఇప్పుడు ముప్ఫయిరెండేళ్ళవాడు. చక్కగా ఉద్యోగం చేసుకుంటున్నాడు. పెద్దాడి దగ్గరే ఉంటూన్న తనకి, మనవణ్ణి, పొట్టమీద కెక్కించుకుని ఆటలాడిస్తూ, అవకాశం దొరికితే "కృష్ణా, రామా" అనుకుంటూండడమే కాలక్షేపం. కొడుకు విపరీతమైన అల్లరి చేస్తాడని చిరంజీవి సౌభాగ్యవతి కోడలికి కోపం అంతా ఇంతా కాదు. చీటికీ, మాటికీ వాణ్ణి పట్టుకుని తెగ బాదుతుంది.

"వాణ్ణి కొడితే నామీద ఒట్టే" అంటాడు పెద్దాడు.

"అల్లరి చేయడం పిల్లల సహజలక్షణం. అంతమాత్రాన వాళ్లు చెడిపోతారనుకోకమ్మా!" అంటాడు తను గతాన్ని నెమరు వేసుకుంటూ, తనలో తాను నవ్వుకుంటూ!

★

పనిలేని పెద్దమనిషి తీరికగా కూర్చుని పాలవాడితో ఇలా అన్నాడు. "ఆవుకీ, పాలవాడికీ ఒక్కటే తేడా. ఆవు కేవలం కల్తీలేని పాలు ఇస్తుంది."

వెంటనే పాలవాడు అందుకుని "అంతేకాదు మరొక్కటి కూడా ఉంది బాబయ్యా, పాలవాడు అప్పుపెడతాడు ఆవు పెట్టదు–" అన్నాడు తాపీగా.




రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.